
## అంతర్జాతీయ మాతృ భాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని ‘అతిథి ప్రసంగం’


# “తెలుగు భాషా అభ్యున్నతి”

### తెలుగు విభాగం

### 20th ఫిబ్రవరి, 2021




Student offering bouquet to Resource Person Dr. G. Sambasiva Rao, Retd. Lecturer, Dept. of Telugu, Andhra Loyola College, Vijayawada







Dr. G. Sambasiva Rao, addressing the students about ‘Importance of Telugu Language’




Students at the Guest Lecture






Felicitation to Dr, Sambasiva Rao by Principal, Vice-Principal and Telugu Department Staff Members




Vote of thanks by Sri S. Sivaiah Nayak, Head, Dept. of Telugu

## అంతర్జాతీయ మాతృ భాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని 'అతిధి ప్రసంగం'

# "తెలుగు భాషా అభ్యున్నతి"

### తెలుగు విభాగం

### 20th ఫిబ్రవరి, 2021

## నివేదిక

ప్రపంచ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగు విభాగము ఆధ్వర్యంలో "మాతృభాషా అభ్యున్నతి"అను అంశముపై కళాశాల విద్యార్థులనుద్దేశించి ది 20-02-2021 శనివారం నాడు వివేకానంద సమావేశమందిరమందు, సాహితీవేత్త విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు ఆంధ్రాలయోలా కళాశాల విజయవాడ, డా. గుమ్మా సాంబశివరావు గారు ముఖ్యఅతిధిగా పాల్గుని ప్రసంగించారు .ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి విస్తరిస్తున్న నేపథ్యంలో మాతృభాషను విస్మరించడం ఫ్యాషన్ గా మారిందన్నారు. ఉపాధి పొందేందుకు ఇతర భాషల అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరు మాతృభాషపై పట్టు సాధిస్తే మిగిలిన అంశాలపై సాధికారత సాధిస్తారన్నారు. ఉపాధి పొందేందుకు ఇతర భాషల అవసరం ఉందన్నారు కానీ తొలుత మాతృభాషలో పట్టును సాధించినప్పుడే ఇతర అంశాలపై త్వరగా పట్టు సాధించేందుకు అవకాశం ఉందన్నారు. ఆ దిశగా ముందుకు సాగాలని తెలుగు భాషలో ఉన్న మధురిమ మరే భాషలో లేదన్నారు.

తెలుగు భాషను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గారు ఇ. వరప్రసాద్ గారు మాట్లాడుతూ మాతృభాష కళ్ళులాంటిదని మాతృభాషను పరిరక్షించుకొనే బాధ్యత మనమీద ఉందని ఆయన అన్నారు. ఈ సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె నవీన్ కుమార్ గారు పాల్గొని ప్రసంగిస్తూ ఈ ప్రపంచంలో అన్ని దేశాలలో తెలుగు భాష మాట్లాడే వాళ్ళు ఉండటం ఆ భాష యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమములో తెలుగు విభాగాధిపతి ఎస్. శివయ్య నాయక్, అధ్యాపకులు డా. జె. వి.చలపతిరావు గారు పాల్గొన్నారు.

# NEWSPAPER CLIPPINGS

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




మాట్లాడుతున్న డాక్టర్ గుమ్మా సాంబశివరావు

**చిట్టినగర్(విజయవాడ పశ్చిమ):** మాతృభాష మనిషి ఎదుగుదలకు తొలి మెట్టని దళవాయి సుబ్బరామయ్య నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. కోటయ్య అన్నారు. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం పాఠశాలలో శనివారం నిర్వహించారు. తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసిన మహానీయుల చిత్రపటాలను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడే శక్తి ఉండటం వల్ల మనిషి ఇతర జీవుల కంటే ప్రత్యేకంగా అభివృద్ధి చెందాడన్నారు. అది భాష వల్లే సాధ్యమైందని చెప్పారు. ప్రపంచంలో ప్రతి వ్యక్తికి మాతృభాష ఉంటుందని, విద్యార్థులు తొలుత మాతృ భాషలో పట్టు సాధించాలన్నారు. మాతృభాషతో పాటు ఇతర భాషలను కూడా గౌరవించాలని తెలుగు బోధకులు ఆర్‌బీ ఉదయ్‌కిరణ్ పేర్కొన్నారు.

**వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ):** మాతృభాషపై పట్టు సాధించినప్పుడే ఆయా వ్యక్తులు మరింత అభివృద్ధిని సాధిస్తారని ఆంధ్ర లయోలా కళాశాల విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు, సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాతృభాష అభ్యున్నతి అంశంపై శనివారం కళాశాల సెమినార్ హాల్‌లో సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాతృభాషలో పట్టు సాధించినప్పుడే ఆంగ్లం లేదా ఇతర అంశాలపై త్వరగా పట్టును సాధించేందుకు అవకాశముంటుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్ తదితరులు మాట్లాడారు.

సాక్షి Sun, 21 February 2021
https://epaper.sakshi.com/c/58589961




## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

మాట్లాడుతున్న డాక్టర్ గుమ్మా సాంబశివరావు

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): మాతృభాష మనిషి ఎదుగుదలకు తొలి మెట్టని దళవాయి సుబ్బరామయ్య నగర పాలక సంస్థ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. కోటయ్య అన్నారు. అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం పాఠశాలలో శనివారం నిర్వహించారు. తెలుగు భాష అభివృద్ధికి కృషి చేసిన మహానీయుల చిత్రపటాలను ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడే శక్తి ఉండటం వల్ల మనిషి ఇతర జీవుల కంటే ప్రత్యేకంగా అభివృద్ధి చెందాడన్నారు. అది భాష వల్లే సాధ్యమైందని చెప్పారు. ప్రపంచంలో ప్రతి వ్యక్తికి మాతృభాష ఉంటుందని, విద్యార్థులు తొలుత మాతృ భాషలో పట్టు సాధించాలన్నారు. మాతృభాషతో పాటు ఇతర భాషలను కూడా గౌరవించాలని తెలుగు బోధకులు ఆర్‌బీ ఉదయ్‌కిరణ్ పేర్కొన్నారు.

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): మాతృభాషపై పట్టు సాధించినప్పుడే ఆయా వ్యక్తులు మరింత అభివృద్ధిని సాధిస్తారని ఆంధ్ర లయోలా కళాశాల విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు, సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాతృభాష అభ్యున్నతి అంశంపై శనివారం కళాశాల సెమినార్ హాల్‌లో సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాతృభాషలో పట్టు సాధించినప్పుడే ఆంగ్లం లేదా ఇతర అంశాలపై త్వరగా పట్టును సాధించేందుకు అవకాశముంటుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్ తదితరులు మాట్లాడారు.


## మాతృభాషపై పట్టు సాధించాలి



మాట్లాడుతున్న డాక్టర్ సాంబశివరావు

వన్‌టౌన్, ఫిబ్రవరి 20 (ప్రభన్యూస్): ప్రతి ఒక్కరూ మాతృభాషపై పట్టు సాధించాలని అప్పుడే మిగిలిన అన్ని అంశాలపై సాధికారతను సాధిస్తారని ఆంధ్ర లయోలా కళాశాల విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు, సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'మాతృభాషా అభ్యున్నతి' అంశంపై శనివారం ఆ కళాశాల సెమినార్ హాల్‌లో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి విస్తరిస్తున్న నేపథ్యంలో మాతృభాషను విస్మరించటం ఫ్యాషన్‌గా మారిందన్నారు. ఉపాధిని పొందేందుకు ఇతర భాషల అవసరం ఉందన్నారు. కానీ తొలుత మాతృభాషలో పట్టు సాధించినప్పుడే ఆంగ్లం లేదా ఇతర అంశాలపై త్వరగా పట్టును సాధించేందుకు అవకాశముంటుందన్నారు. ఆ దిశగా అందరూ ముందుకు సాగాలన్నారు. తెలుగు భాషలో ఉన్న మధురిమ మరే భాషలోనూ లేదన్నారు. తెలుగు భాషను కాపాడుకోవటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాషా వికాసానికి అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నవీన్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ జేపీ చలపతిరావు, శివయ్యనాయక్ తదితరులు ప్రసంగించారు.

epaper.prabhanews.com
Sun, 21 February 2021
https://epaper.prabhanews

# మాతృభాషపై పట్టు సాధించాలి

**● సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు**

**వన్‌టౌన్, ఫిబ్రవరి 20 :** ప్రతి ఒక్కరూ మాతృభాషపై పట్టు సాధించాలని అప్పుడే మిగిలిన అంశాలపై సాధికారతను సాధిస్తారని ఆంధ్ర లయోలా కళాశాల విశ్రాంత ఆంధ్రోపన్యాసకుడు, సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రాంతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'మాతృభాషా అభ్యున్నతి' అంశంపై శనివారం ఆ కళాశాల సెమినార్ హాల్‌లో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గుమ్మా సాంబశివరావు మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి విస్తరిస్తున్న నేపథ్యంలో మాతృభాషను విస్మరించటం ఫ్యాషన్‌గా మారిందన్నారు. ఉపాధిని పొందేందుకు ఇతర భాషల అవసరం ఉందన్నారు. కానీ తొలుత మాతృభాషలో పట్టుసాధించినప్పుడే ఆంగ్లం లేదా ఇతర అంశాలపై త్వరగా పట్టు సాధించేందుకు అవకాశముంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 21 February 2021
https://epaper.andhrajyothy.com/

# మాతృభాషపై పట్టు సాధించాలి

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** మాతృభాషపై పట్టుసాధించినప్పుడే అన్ని అంశాల్లో సాధికారత సాధిస్తారని సాహితీవేత్త గుమ్మా సాంబశివరావు అన్నారు. కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'మాతృభాష అభ్యున్నతి' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి నానాటికీ విస్తరిస్తున్న నేపథ్యంలో మాతృభాషను విస్మరించడం ఒక ఫ్యాషన్‌గా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాతృ భాషలో పట్టు సాధిస్తే ఆంగ్లం ఇతర భాషలపై పట్టు సాధించడానికి ఆస్కారం ఉంటుందని, తద్వారా ఉపాధి పొందవచ్చని, ఆదిశగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. తెలుగు భాషలో ఉన్న మాధుర్యం ఏ భాషలో లేదన్నారు. తెలుగును కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాద్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కె.నవీన్‌కుమార్, తెలుగు అధ్యాపకులు జేవీ.చలపతిరావు, శివయ్యనాయక్ పాల్గొన్నారు.

# INVITATION

ISO 9001:2015 NAAC 'A' GRADE IN CYCLE 3

**కాకరపర్తి భావనారాయణ కళాశాల (స్వయంప్రతిపత్తి)**

**కొత్తపేట, విజయవాడ**

## తెలుగు విభాగం

అంతర్జాతీయ మాతృ భాషాదినోత్సవాన్ని పురస్కరించుకొని

నిర్వహిస్తున్న 'అతిధి ప్రసంగం'

## "తెలుగు భాషా అభ్యున్నతి"

అందరికి హృదయ పూర్వక ఆహ్వానము

**20th ఫిబ్రవరి, 2021 (శనివారం) @ మ॥03.00 గం.**

**వేదిక: వివేకానంద సెమినార్ హాల్**

**ముఖ్య అతిధి**

**డా. గుమ్మా సాంబశివ రావు**

విశ్రాంత ఆంధ్ర ఉపన్యాసకులు, ఆంధ్ర లయోలా కళాశాల, విజయవాడ

**సభాధ్యక్షులు**

**శ్రీ. ఈ. వరప్రసాద్**

ప్రిన్సిపాల్, కె. బి. యస్. కళాశాల